మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 10-08-2025 | సంపుటి : 14 | సంచిక :65 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Sunday | 10-08-2025 | Volume :14 | Issue:65 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## తెలంగాణలో ఎన్టీపీసీ రూ.80 వేల కోట్ల

# ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు



హైదరాబాద్, ఆగష్టు 9 : తెలంగాణకు పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు.

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్..



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ్టి(శనివారం) నుంచి ఈనెల 15వ తేదీ వరకూ భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే కొన్ని గంటల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ ఎల్లో హెచ్చరిక 15వ తేదీ వరకూ ఉంటుందని తెలిపింది. కాగా, నగరంలో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు నగరవాసులు తమ ప్రయాణాన్ని వాతావరణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించింది. భారత వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. హైదరాబాద్‌లో భారీ వర్ష పడే అవకాశం ఉందని పేర్కొంది. %+ఎవీజ%, పోలీసులు, హైడ్రా విభాగాల అధికారులతో సహా.. కలెక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించింది. అధికారులు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ.. ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపింది. వెంటనే ముందుజాగ్రత్త చర్యలు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఆగస్టు 13న భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది పోలీసులు, హైడ్రా విభాగాల అధికారులతో సహా.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించింది. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ. హైదరాబాద్‌తోపాటు నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, మహబూబ్ నగర్, నారాయణపేట, జగిత్యాలలో బలమైన తుపానులు సంభవించే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది

## నేను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే..
## కేసీఆర్, కేటీఆర్ జీవితాంతం జైల్లోనే..



కేంద్ర మంత్రి బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్లపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలి. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లికిక్కి వస్తుంది. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉంది. విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదు?. ఫోన్ ట్యాపింగ్‌పై తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధం. ట్యాపింగ్ చేయలేదని

2లో

# కోల్‌కతాలో తీవ్ర ఉద్రిక్తత




కోల్‌కతా, ఆగష్టు 9 : కోల్‌కతా లోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై అత్యాచార ఘటన జరిగి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా బెంగాల్ మళ్లీ ఒక్కసారిగా అట్టుడికింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కార్యాలయం ఉన్న రాష్ట్ర సచివాలయం నబన్నాకు ఈ ఉదయం జరిగిన నిరసన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. వీరిలో పోలీసులు కూడా ఉన్నారు.

ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ విద్యార్థినిపై దారుణ సామూహిక అత్యాచార ఘటన జరిగి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా బాధితురాలి తల్లిదండ్రులు 'నబన్నా అభియాన్'కు పిలుపునిచ్చారు. ఈ పిలుపుకు బెంగాల్ రాజధాని కోల్ కతాలో విపరీతమైన ప్రతిస్పందన లభించింది. నబన్నా అభియాన్ కు మద్దతుగా అనేక మంది ర్యాలీలో పాల్గొని తమ నిరసన వెలిబుచ్చారు. దీంతో పలు చోట్ల పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసు చర్యలో తన తలకు గాయమైందని మృతురాలి తల్లి ఆరోపించారు. 'వాళ్లు మమ్మల్ని ఎందుకు ఆపుతున్నారు? మాకు కావలసిందల్లా సచివాలయానికి చేరుకుని నా కూతురికి న్యాయం చేయాలని కోరడమే' అని మృతురాలి తల్లిదండ్రులు అంటున్నారు. ర్యాలీకి కోర్టు అనుమతి ఉన్నప్పటికీ, ప్రభుత్వం మార్చ్‌లో పాల్గొనకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని మృతురాలి తండ్రి ఆరోపించారు.

గత సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్ జీ కర్ ఆసుపత్రిలో జరిగిన యువ వైద్యురాలి అత్యాచారం, హత్య దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా వైద్యులు తమ ఆందోళనలను వ్యక్తం చేసి సమ్మెకు దిగారు. ఈ జనవరిలో ఈ కేసులో పౌర పోలీసు వాలంటీర్ అయిన సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించడంతో అతనికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాధితురాలి తల్లిదండ్రులు ఈ విచారణతో ఏకీభవించడం లేదు. వారు ఇటీవల ఢిల్లీలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌ను కలిసి, తమ కుమార్తెపై జరిగిన అత్యాచార హత్య కేసులో ఏజెన్సీ దర్యాప్తు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

కోల్‌కతాకు తిరిగి వచ్చిన బాధిత తల్లిదండ్రులు ముఖ్యమంత్రిని కలవాలని ఆశిస్తూ నబన్న వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని గ్రహించిన పోలీసులు, ముఖ్యంగా నబన్న ఉన్న హౌరా జిల్లాలో, ఆ రోడ్డు మార్గంలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే, నిరసనకారులు హెచ్చరికలను పట్టించుకోకుండా, పలు చోట్ల పోలీసులతో ఘర్షణకు దిగారు. హౌరాలోని సంత్రాగచి వద్ద, ఇనుప బారికేడ్లను ఛేదించడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. హౌరాను కలిపే విద్యాసాగర్ సేతు వైపు వెళ్లేందుకు నిరసన కారులు ప్రయత్నించినప్పుడు పార్క్ స్ట్రీట్ క్రాసింగ్ వద్ద కూడా వారిపై లాఠీచార్జ్ జరిగింది. పోలీసు చర్యలో కనీసం 100 మంది నిరసనకారులు గాయపడ్డారని బిజెపి అంటోంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి, ఇతర బిజెపి ఎమ్మెల్యేలు పార్క్ స్ట్రీట్-జవహర్‌లాల్ నెహ్రూ రోడ్ క్రాసింగ్ వద్ద నిరసన తెలిపారు.

## సినీ కార్మికుల వేతనాల పెంపునకు నేను హామీ ఇవ్వలేదు: చిరంజీవి



2లో

# మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక

2లో



## మల్లారెడ్డి సంచలనం..
# రాజకీయాలకు గుడ్‌బై..!

హైదరాబాద్, ఆగస్టు9 రాజకీయాలపై మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు

2లో



## నేను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. కేసీఆర్, కేటీఆర్ జీవితాంతం జైల్లోనే..

కుటుంబ సభ్యులపై కేటీఆర్ ప్రమాణం చేయాలి. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పండి. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు.కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు. చౌకబారు ఆరోపణలు చేయడం, థర్డ్ క్లాస్ ప్రకటనలు చేయడం ఆయనకు కొత్త కాదని విమర్శించారు.

## మల్లారెడ్డి సంచలనం.. రాజకీయాలకు గుడ్‌బై..!

మల్లారెడ్డి.తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు.దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సీతక్క చెప్పారు. రాజ్యాంగం లేకపోతే మనకు రాజ్యాంగ ఫలాలు అందవని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు అటవీ ప్రాంతాల్లో నీళ్లు, నిధులు అడవులను ఆక్రమిస్తున్నాయని మండిపడ్డారు. ఆ విషయాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులు తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి హక్కులను తెలియజేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలదే అని ఆమె సూచించారు.తాను ఈ స్థాయిలోకి రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఎన్ని సమస్యలున్నా తాను విద్యను ఆపలేదని గుర్తు చేశారు. అందుకే విద్యా రంగంలో ఆదివాసీలు రాణించాలని హితవు పలికారు. ఎదిగి వచ్చిన ఆదివాసీ బిడ్డలు తోటి సమాజం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలన్నారు. మీతో కలిసి నడవడానికి సిద్ధంగానే ఉంటామని పేర్కొన్నారు. ఆదివాసీ చరిత్రను తవ్వండి, పురాతన ఆనవాలను గుర్తించండి, మన చరిత్ర రికార్డ్ చేయండని ఉద్ఘాటించారు. అప్పుడే మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు బలంగా తెలియజేయగలమని చెప్పుకొచ్చింది. ప్రకృతి మీద ఆధారపడి ఎదిగే జాతి మనది. ఈ ప్రత్యేకతను మనం కాపాడుకోవాలని అని తెలిపారు. మన జాతులు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని మంత్రి సీతక్క స్పష్టం చేసింది.

## సినీ కార్మికుల వేతనాల పెంపునకు నేను హామీ ఇవ్వలేదు: చిరంజీవి

హైదరాబాద్: సినీ కార్మికుల వేతనాల వివాదం రోజుకో ఆసక్తికర వార్తతో ముందుకొస్తోంది. తాజాగా ఈ వివాదం విషయంలో మెగాస్టార్ చిరంజీవి వార్తల్లోకెక్కారు. ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకునే కొంతమంది వ్యక్తులు.. తాను వారిని కలిశానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కార్మికుల 30 శాతం వేతన పెంపు వంటి వారి డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.సినీ కార్మికులకు 30శాతం వేతనాలు పెంచి, తాను త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తానని హామీ ఇచ్చినట్లు మీడియాకు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చిరంజీవి పేర్కొన్నారు. తాను కార్మికుల సంఘాల నుంచి ఎవరినీ కలవలేదని మెగాస్టార్ తేల్చి చెప్పారు. ఇది ఒక పరిశ్రమ సమస్య అని, తనతో సహా ఏ వ్యక్తీ దీన్ని పరిష్కరించడానికి ఏకపక్ష హామీలు ఇవ్వలేరని వివరించారు. ఫిల్మ్ ఛాంబర్ అనేది తెలుగు చలనచిత్ర పరిశ్రమకు అత్యున్నత సంస్థ మాత్రమే అని తెలిపారు. ఆ సంస్థ మాత్రమే.. సమష్టిగా సంబంధిత వారందరితో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారాన్ని కనుగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గందరగోళం సృష్టించే ఇటువంటి నిరాధార, ప్రేరేపిత వాదనలన్నింటినీ ఖండిస్తున్నట్లు చిరంజీవి చెప్పుకొచ్చారు.తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో వర్కర్స్ ఫెడరేషన్‌కు చెందిన కార్మిక సంఘాలు వేతనాల పెంపు కోసం సినిమా షూటింగ్‌లను నిలిపివేసి బంద్ కొనసాగిస్తున్నాయని తెలిసిందే. వర్కర్ల ప్రధాన డిమాండ్ వేతనాలను 30 శాతం మేర పెంచాలని. దీనిపై ఫెడరేషన్ ప్రతినిధులు ఇప్పటికే ఫిలిం ఛాంబర్‌తో చర్చలు జరిపారు. అయితే చర్చలపై నిర్మాతలు సరిగ్గా స్పందించకపోవడంతో నిరసనగా బంద్ ప్రకటించారు. అయితే సినీ కార్మికుల వేతనాల పెంపు విషయంపై చిరంజీవితో నిర్మాతలు సమావేశమై చర్చలు కూడా జరిపారు. రోజుకో మలుపు తీసుకుంటున్న సినీ కార్మికుల వేతనాల పెంపు వివాదం ఎలా పరిష్కారం అవుతుందో అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్

**నమస్తే హైదరాబాద్ :** శీ సత్య సాయి జిల్లా కదిరి నియోజక వర్గం తనకల్లు మండలం దిగువ తొట్లిపల్లి పంచాయతీ ముల్లోలపల్లి వైఎస్ఆర్సీపీ నాయకులు బుగిడె బీరప్ప కుమార్తె బుగిడె త్రిష వివాహ రిసెప్షన్ కి కొక్కంటి క్రాస్ లోని శివ సాయి కన్వెన్షన్ హాల్ లో పాల్గొన్న తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మరియు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కొండ మల్లికార్జున,కొండకమర్లా ముస్తఫా, బిఎస్ కలాం రెడ్డిపీర,మోహన, ఎంపీటీసీ రమణ, లక్ష్మీపతి,రమేశ్ నాయక్, భయ్యా రెడ్డి, సూర్య నారాయణ,మరాలపల్లి రమణ,వేణు తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు -కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ లకు కార్పొరేటర్ కార్యాలయంలో అడపడుచులందరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళు అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రాఖీ పండుగను జరుపుకుంటారు అన్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారని గుర్తుచేశారు. రాఖీ కట్టిన సోదరీమణులు అందరికి కార్పొరేటర్ బహుమతులు అందించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగారంలో ఘనంగా 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగార నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 9)** నాగారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకుబ్ వలి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వరి కొప్పుల నరేష్ హాజరై జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి యంపిటీసి,జెడ్పిటిసి మరియు సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాల్సిన భాద్యత ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ మిత్రుని మీద ఉన్నదని గుర్తు చేశారు.మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలను ప్రతి ఒక్క గడప గడపకు తెలియ చెప్పే భాద్యత మన మీద ఉందని అన్నారు.మన మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు,మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన వల్లూరి ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పడమటింటి యేసు పాదం వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరావు సమక్షంలో అవార్డుల ఎంపిక జరుగుతున్నట్లు వల్లూరి ఫౌండేషన్ ఇండియా సెక్రెటరీ దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 17న రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ఎమ్మెల్సీ విజయశాంతి ఓయు ప్రొఫెసర్ కాసిం సినీ ప్రముఖులు బాబు మోహన్ అలీ సుమన్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందజేస్తారని తెలిపారు. సామాజిక, సేవ పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా రంగం, కళ, విద్య, వైద్యం, వ్యాపారం, సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర రంగాలలో సదిభావంతులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్యర్యంలో అందజేసే ఎన్టీఆర్ సేవారత్న అవార్డు, రతన్ టాటా సేవా రత్న అవార్డు, మదర్ తెరిసా సేవా రత్న అవార్డు, సావిత్రిబాయి పూలే సేవా రత్న అవార్డు, జ్యోతిరావు పూలే సేవా రత్న అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డు, స్వామి వివేకానంద సేవా రత్న అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవా రత్న అవార్డు, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవా రత్న అవార్డు, ఎస్పీ బాలసుబ్రమణ్యం సేవా రత్న అవార్డు, దళిత రత్న అవార్డు, పద్మ చక్ర అవార్డు, గౌరవ డాక్టరేట్ తదితర పేరుగాంచిన అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని యేసుపాదం తెలిపారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ఈనెల13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నాయని ఆసక్తి గల ప్రతిభావంతులు పూర్తి వివరాలకు 93810 13197 గల సెల్ నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.


## 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించబడింది

**ఘట్ కేసర్ ఆగస్ట్ 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ దేశం లో ఎంతో మందిని నాయకులని తయారుచేసి, దేశానికి సేవ చేసే అవకాశం యూత్ కాంగ్రెస్ నాయకులకి లభించింది అని తెలిపారు. అలాగే ఈరోజు తెలంగాణ రాష్ట్ర లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడప కు చేరే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలియజేస్తు పార్టీ ని మరింత బలోపేతం చేయాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ నాయకులు రఫీయుదిన్, కార్తీక్, సాయి చేరన్, బాలకృష్ణ,దామోదర్ రెడ్డి, సల్మాన్ రాజు, నిఖిల్,వివేక్ రెడ్డి, హరివార్ధాన్, మణికంఠ, బాబుల్ తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా వి. అరుణ్ కుమార్ గౌడ్ నియామకం

**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉప్పల్ కు చెందిన వి. అరుణ్ కుమార్ గౌడ్ ను నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అరుణ్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ "నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ కి, మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని, బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని అని తెలిపారు."సంస్థ అభివృద్ధికి శాయశక్తులకు చేస్తానని పేర్కొన్నారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తానని, నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన అరుణ్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐ డి సి సి ఎన్ కోర్స్‌లో జాతీయ స్థాయిలో రాందేవ్ రావ్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ నర్సెస్ సిబ్బంది ఘనవిజయం.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**రాందేవ్ రావ్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బందికి జాతీయ స్థాయి లో గుర్తింపు.

మన రాందేవ్ రావ్ ఆసుపత్రి సిబ్బంది ఇండియన్ డిప్లమా ఇన్ క్రిటికల్ కేర్ నర్సింగ్ (%×ణజజచీ%) కోర్స్‌ను విజయవంతంగా పూర్తి చేసి జాతీయ స్థాయి లో మొదటి ఐదుగురి లో ఒకరి గా నిలిచారు.

హైదరాబాద్ మొత్తం లో 12 మంది ఉత్తీర్ణులు ఐతే అందులో మన ఆసుపత్రి వారు ముగ్గురు ఉన్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

1. శోభా రాణి
2. ఆశ జ్యోతి3. రాణి

ఈ ఐ డి సి సి ఎన్ కోర్స్ ను మదర్ తెరస్సా మరియు ఫ్లోరెన్స్ నైటింగల్ ని ఆదర్శం గా తీసుకొని %ణతీ% శ్రీనివాస్ సామవేదం ( %ూశ్రీశ్రీ ×అఎఖు జూతీవంఅసవత్ జతీత్అఖుశ్రీ ఖుతీవ%) మరియు డా స్మిత మరియు డా ధృతి ఆధ్వర్యం లో అత్యున్నత ప్రమాణాలతో భోధించి భారత దేశం లో నే ఐ డి సి సి ఎన్ కోర్స్ చేసిన మొదటి పది మంది లో రెండు ర్యాంకులు మన రాందేవ్ రావ్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది సాధించినందుకు ఆసుపత్రి యాజమాన్యం విక్రందేవ్ రావ్ , మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి , అపర్ణ రావ్ అభినందించారు.

సేవ రంగం లోనే కాకుండా వృత్తి విద్య సంబంధమైన కోర్సు లు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్థాపించి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు ఈ ఐ డి సి సి ఎన్ కోర్స్ పాస్ ఐనందుకు వారికి నెలకు 75000 వేల రూపాయల జీతం ఇవ్వడం జరుగుతుంది.ఇలా వారిని ప్రోత్సహించినందుకు ఆసుపత్రి యాజమాన్యానికి ఈ పాస్ ఐన నర్సింగ్ స్టాఫ్ కృతజ్ఞతలు తెలిపారు. “మా సిబ్బంది సాధించిన ఈ విజయంతో ఆసుపత్రి ప్రతిష్ఠ మరింత పెరిగింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిక్షణలు పొందేలా ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము,” అని ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డా కె కామలాకర్ , సి ఈ ఓ డా ఎన్ యోబు తెలిపారు.

# ఘనంగా 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### ౧- యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం లో ని రామంతాపూర్, మల్లాపూర్ డివిజన్ లలో 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం గా జరిగిన వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి సచిన్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు వెరుపుల జయంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ యువజన కాంగ్రెస్



జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,సాగ శ్రీధర్,భాను సీదులు,భాస్కర్, బిన్నీ, చింటూ, సాయి, శంకర్, గౌతమ్, అరుణ్, పాషా, సురేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం వినేష్, ఉపాధ్యక్షులు ప్రణీత్,ఆర్గనైజషన్ సెక్రటరీ పర్వీజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవ సంధర్బంగ జాతియ జెండా ను మరియు యువజన కాంగ్రెస్ జెండా ను ఆవిష్కరించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్...





**నమస్తే హైదరాబాద్ :**హన్మకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో జాతీయ జెండాను మరియు యువజన కాంగ్రెస్ జెండా ను ఆవిష్కరించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే ఆర్ దిలీప్ రాజ్.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ యువజన కాంగ్రెస్ నాయకులతో నవభారత నిర్మాణానికి పాటుపడతామని సమసమాజ స్థాపనకై పోరాడుతామని ఆడపిల్లల రక్షణలో ముందుంటామని మహిళలకు సమన్యాయం సముచిత స్థానం కల్పిస్తామని రాజ్యాంగ పరిరక్షణకై పాటుపడతామని కులవివక్షను కూలదోస్తామని మతరాజకీయాలను మంటకలుపుతామని పోలియో టీబీ నిర్మూలనకై పనిచేస్తామని డ్రగ్స్ ఇతర మాదకద్రవ్య రహిత నవభారత నిర్మానానికై రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ఆదర్శంగా తీసుకుని స్వలాభం కోసం కాకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాతాలకోసం పనిచేస్తామని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా కార్యాచరణ ఉంటుందని పార్టీకి వెన్నుముకలా ఉంటామని యువజన కాంగ్రెస్ పక్షాన నిరంతరం అందరం కలిసికట్టుగా శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపల్లి సాగరిక రావు, తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రంగనాథ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మరియూ వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ అశ్విన్ రాథోడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ అధ్యక్షులు,మండల యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సన్నిహిత్ - శ్రీనిధి ల సంగీత్ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...

**నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ప్రొఫెసర్ తోపుచెర్ల యాదగిరి రావు, కుమారుడు సన్నిహిత్ - శ్రీనిధి ల సంగీత్ కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్చం ఇచ్చి ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా జవహర్ బాల్ మంచ్ చైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మాధవరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# ప్రధాన చౌరస్తాలో రాఖీల సందడి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నిమ్మల యాదగిరి మంజుల ప్రధాన చౌరస్తాలో రాఖీ పండుగ సందర్భంగా శనివారం రాఖీల పండుగ నెలకొంది ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాఖీ పండుగ హిందువులు జరుపుకునే ప్రధాన పండగలలో ఒకటి. రాఖి అనగా రక్షణ బంధం తోబుట్టువుల మధ్య బంధానికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుంటారు. మహోత్తరమైన పండుగ భారతదేశంలో హిందువులు మాత్రమే జరుపుకుంటారు. లేదా ఇతర మతాల ప్రజలు కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ప్రతి సోదరుడు తన అక్కాచెల్లెళ్లకు తోచిన మేరకు కానుకలు సమర్పించి వారి ముఖంలో చిరునవ్వు చిందింప చేస్తాడు. ఎల్లవేళలా తోడుంటానని అభయమిస్తాడు. ఈసారి ఘనంగా జరుపుకునేందుకు మహిళలు రాఖీలు కొనుగోలు చేశారు.

# యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోచారం ఆగస్ట 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకిటి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుక్వర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి హాజరు అయ్యి యూత్ కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్, మధు, రాము, అక్షయ్, ఆవుల మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 9)** మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ములకు రాఖీలు గట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆర్టిసి బస్సులు ఆటోలు ప్రయాణికులతో కిటకిటలాడాయి. తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ.ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పదనం గుర్తుకు వస్తుంది. అన్నచెల్లెళ్ల మధ్య సంబంధం మాత్రమే కాదు, స్నేహితుల మధ్య, సైనికుల పట్ల మహిళల కృతజ్ఞత భావం చూపించడానికీ ఈ రాఖీ పండుగ ఒక వేదికగా మారింది.రాఖీ పండుగ అనేది అనుబంధాల ఆత్మీయతను, కుటుంబ విలువలను గుర్తు చేసే పవిత్ర వేడుక. ఇది ఒక్కరోజు వేడుక మాత్రమే కాకుండా జీవితాంతం మిగిలే బంధానికి సంకేతం. చెల్లెలు కట్టే రాఖీ, అన్నయ్య హృదయంలో ఒక బాధ్యతను బలంగా నాటుతుంది.మన సంస్కృతిలోని ఈ గొప్ప పండుగను మనం ఎంతో ఆరాధనతో, గౌరవంతో జరుపుకుంటూ, కొత్త తరాలకు దీని విశిష్టతను తెలిపే బాధ్యత మనందరిపైన ఉంది.

# కొత్తగా పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమా కి దరఖాస్తు చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్

**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 9)** 2025 జూన్ 05 లోపు కొత్తగా పట్టా పాసు పుస్తకం పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ

18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 మధ్య ఉండాలి) ఆయా క్లస్టర్ ఏయిఓ ను వ్యక్తిగతంగా సంప్రదించి ఎన్రోల్మెంట్ ఫారమ్ పూరించి సంతకం చేసి ఇవ్వాలని, ఎన్రోల్మెంట్ ఫారంతో పాటు ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్‌బుక్,నామినీ ఆధార్ కార్డు జతపరచి ఇవ్వాలని తెలియజేశారు. నమోదు/పునరుద్ధరణ పూర్తయి, డేటా ఇన్సూరెన్స్ కంపెనీకి పంపిన రైతులకే కవరేజి ఉంటుందని అన్నారు. 2025 ఆగస్టు 12 లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జన్మదిన వేడుకలు



**కాజీపేట ఆగస్టు 9 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ వరంగల్ ఎంపీ మనమందరం ఆప్యాయంగా పిలుచుకునే సిరిసిల్ల రాజయ్య పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన 62 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ విజయ శ్రీ సయ్యద్ రజాలి వారితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రంగనాథం క్రాంతి భరద్వాజ్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ ( బబ్లు ) బిసి సెల్ నాయకులు దువ్వ రాజులు సయ్యద్ ఆసిఫ్ విసం సురేందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసిన వినోద్




**పోచారం ఆగస్టు 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా లో జక్కిడి శివ చరణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ అజయ్ , మరియు అసెంబ్లీ అధ్యక్షులు తోటకూర రాహుల్ వారి సారథ్యంలో 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్ తో ఘట్కేసర్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్, శ్రీహరి, శ్రావణ్ యాదవ్, మధు యాదవ్, బాబు యాదవ్, నవీన్ చారి పాల్గొన్నారు.

## నాచారం కార్పొరేటర్ దంపతులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు



**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్):** ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం తార్నాక బ్రాంచ్ ఇన్చార్జి సిస్టర్ సౌజన్య శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలి

సూర్యాపేటటౌన్, ఆగస్టు 9: ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలని గిరిజన అభివృద్ధి శాఖ జిల్లా అధికారి శంకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేం ద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ సూచించిన నియమాలను ఆచరిస్తూ జీవితంలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. మూడనమ్మకాలను వీడి పేదరికం నుంచి బయటపడాలన్నారు. అంతకు ముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహంఅదికారులు సాయిరాములు, లింగయ్య, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రామంతపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయం 42వ సంవత్సర పూజ కార్యక్రమం





**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ ఇందిరా నగర్ లోని పద్మశాలి సంఘం భవనంలో రామంతపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, అడ్వకేట్ మాచర్ల రంగయ్య లు పాల్గొని భక్త మార్కండేయ ఆశీస్సులు స్వీకరించడం జరిగింది.

కార్యక్రమంలో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శిరీషాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య, ఉపాధ్యక్షులు ఏలే రమేష్, సంగిశెట్టి యాదగిరి, సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి, సహాయ కోశాధికారి దునుక మురళి, కార్య నిర్వాహ సభ్యులు సంఘం వేణు, మునగపాటి నరసింహ, ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సింలు, గాడిపల్లి లక్ష్మీనారాయణ, గంజి సురేష్, మిరియాల సందీప్, సలహాదారులు పీవీ రాంనర్సయ్య,గుండ్ల రవీందర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, చింతల సత్యనారాయణ, శేషయ్య, చిక్క సత్యనారాయణ, భక్త మార్కండేయ శివాలయం చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కల పెంటయ్య, సకినాల కృష్ణ, రాపోలు రాములు, తిరందాసు వెంకటేష్, గుర్రం అంబయ్య, మరియు కుల బాంధవులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం అన్నదాత బొమ్మ కేశవులు దంపతులు నిర్వహించడం జరిగింది.

## ఆకారపు అరుణ్ పటేల్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన ఉచిత మహిళా బస్సు ప్రయాణికులు

**ఉప్పల్ ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం, రాఖీ పౌర్ణమి సందర్భంగా లి“భారత్ కి బేటియోం కే భాయ్” ్న “నారి సురక్ష కా రక్షక్ – రాహుల్ భయ్యా” లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఉచిత బస్సు లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, యువజన కాంగ్రెస్ నాయకులు కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి లకు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. బస్సులో ఉన్న మహిళలు ఇంకా 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు .గృహ జ్యోతి, సన్న బియ్యం, రేషన్ కార్డు లాంటి పథకాలు బాగున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,సచిన్,ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వాసు నాయక్, అశోక్, బాపి రెడ్డి, బిన్నీ, భాను, భాస్కర్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ పర్వదినం

### – మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు నివాసం లో రక్ష బంధన్ వేడుకలు





**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు కు తోబుట్టువులు విజయలక్ష్మి, భ్రమరాంబ, సరస్వతి లు రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని ఆయన తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహల్లో జరుపుకోవాలని ఆయన కోరారు.

## నాచారం కార్పొరేటర్ నివాసంలో ఘనంగా రాఖీ సంబరాలు



**ఉప్పల్, ఆగస్టు 9 ( నమస్తే హైదరాబాద్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా డివిజన్ లోని మహిళా నాయకురాళ్లు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ నివాసంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వారి సోదరి పద్మ నరసింహ జెల్లా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, బాలమణి, సువర్ణ, సుగుణాకర్ రావు, ఆదిలక్ష్మి, చంద్రశేఖర్, లక్ష్మి, లీల, భారతమ్మ భాగ్య, అజ్మీరి, లతా వాణి తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ పుల్యాల కిషన్ కు రాఖీని కట్టిన మహిళ ఏ ఎస్ఐ నాగమణి, కానిస్టేబుల్ సమీర




**కాజిపేట్ ఆగస్టు 9 నమస్తే హైదరాబాద్** మన భారత దేశంలో నిర్వహించే పండుగలలో ఎటువంటి భేదభావం లేకుండా ప్రతి ఒక్కరు నిర్వహించే పండుగ రాఖీ అన్న తమ్ముళు తమకు రక్షగా ఉండాలి అని తెలుగింటి ఆడపడుచులు వారికి రాఖీని కడతారు ఈ సందర్భంగా సీఐ పుల్యాల కిషన్ మరియు తమ తోటి పోలీస్ సిబ్బంది కి రాఖీని కట్టి మహిళా ఏ ఎస్ ఐ నాగ నాగమణి ,సమీర ,కానిస్టేబుల్స్ వారిపై ఉన్న గౌరవాన్ని తెలియజేశారు

# జగన్ మోహన్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి.



## దళిత యువకుడు పవన్ పై దాడిని ఖండిస్తున్నాం.
## మేకల దాసు.టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి.

**నమస్తే హైదరాబాద్ :** తిరుపతి లో దళితయువకుడు పవన్ పై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దినేష్ రెడ్డి,అనిల్ రెడ్డిలు అతి దారుణంగా దాడిచేసిన మృత్యుఘటనను ఖండిస్తూన్నామని మేకల దాసు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అన్నారు.శనివారం మండలకేంద్ర మైన దుర్గిలో టిడిపి ఎస్సీ సెల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

మొన్న జగన్ మోహన్ రెడ్డి మానవత్వం మరచి తన కన్వాయ్ ఢీకొని వృద్ధ దళితుడు సింగయ్య ప్రాణాలను కోల్పోయేలా చేసి ఆ విషాద ఘటనను దాచిపెట్టి వైసిపి ఆడిన ఆ బొంకు రాజకీయా న్ని ప్రజలంతా చూశారన్నారు.ఇదే ధోరణి నిన్న తిరుపతి లో జరగడం ఎంతో శోచనీయం అన్నారు అయినా సిగ్గు లేకుండా మేము క్షమాపణ చెప్పాం, మీకేం సమస్య అని మాట్లాడటం వైసీపీ అహంకారానికి నిదర్శనం అని పార్టీ నాయకత్వంను దుయ్యపట్టారు. దాడులు దళిత సమాజంను కించపరిచే విధంగా ఉన్నాయాన్నారు.ద లిత హక్కులు,భద్రత, గౌరవం,పట్ల పార్టీకి గౌరవం లేదని వైసిపీ దళిత వ్యతి రేకపార్టీ అని మరోసారి రుజువైంది అన్నారు.నిజంగా దళితుల పై జగన్ మోహన్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే దళితుల పై దాడి చేసిన వారిని పార్టీ నుండి బహిష్కరణ చేయాలి అని దాసు డిమాండ్ చేశారు.అలాంటి సాహసం చేయలేక పొతే వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.శాంతి భద్రతల పరి రక్షణలోకూటమిప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠి నంగా చర్యలుతీసుకుంటుంది.

# వాహనాల్లో ప్రయాణించే పిల్లల భద్రతపై ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న -

**నమస్తే హైదరాబాద్ :** దేశం , ఆంధ్రప్రదేశ్ లో వాహనాలలో ప్రయాణించే పిల్లల భద్రతపై సర్వే, రోడ్డు ప్రమాదాలు %-% మరణాలు, చట్టాలు %-% మార్గదర్శకాలు, నిబంధనల అతిక్రమణ ఆధునిక ప్రమాణాలపై ప్రభుత్వ చర్యలను గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంటశ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారులు శాఖ మంత్రి, నితిన్ జైరాం గడ్కరి సమాదానమిస్తూ %-%ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వివరాలను రాష్ట్రాలనుండి కేంద్రం సేకరిస్తుందని, దేశం మొత్తంలో 2018 లో 9,857 మంది, 2019 లో 10,950 మంది, 2020 లో 7,117 మంది, 2021 లో 7,764 మంది 2022 లో 9,528 మంది 18 సంవత్సరాల లోపు పిల్లలు రోడ్డు ప్రమాదాలలో చనిపోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా 330, 414, 412, 381 మరియు 474 మంది పిల్లలు చనిపోయారని తెలిపారు.

భద్రతా బెల్టు నియంత్రణ వ్యవస్థ లేకుండా 14 సం.లు వయస్సు నిండని పిల్లలతో వాహనాన్ని నడిపే లేక నడపడానికి అనుమతించే వ్యక్తికి రూ.1,000 లు జరిమానా విధించే నిభందన మోటార్ వేహికల్స్ చట్టం 1988 కలిగి వున్నదని తెలిపారు. సెంట్రల్ మోటార్ వెహికల్స్ చట్టం 1989 నిభందన ప్రకారం, వాహనాలలో పిల్లల కూర్చునే




స్థానాలలో కనీసం ఒక నియంత్రణ వ్యవస్థ తప్పక ఏర్పాటుచేయాలని తెలిపారు.రెండు చక్రాల వాహనాలపై వెనక సీటులో ప్రయాణించే 4 సం.ల పిల్లల భద్రత కోసం కవచం ప్రమాద శిరస్త్రాణం ఉపయోగించాలని రోడ్డు రవాణాజాతీయ రహదారులు శాఖ అదేశాలు ఇచ్చిందని అన్ని చట్ట నిభందలను రాష్ట్రాలు అమలుచేస్తాయని తెలియజేశారు.

# విష సంస్కృతికి బాటలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

- నియోజకవర్గంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నాలు
- టీడీపీ కి పట్టున్న గ్రామాలే టార్గెట్ గా మాజీ ఎమ్మెల్యే నీచ రాజకీయం
- జల్ జీవన్ మిషన్ శిలాఫలకం ధ్వంసం వెనుక వైసీపీ నేతలు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ,ప్రశాంతంగా ఉండే కావలి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విష సంస్కృతికి బాటలు వేస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. మండలం లోని తుమ్మలపెంట గ్రామంలో వైసీపీ నేతలు కూల్చిన జలజీవన్ మిషన్ శిలాఫలకం, పైలాన్ ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ అర్ధరాత్రి జకరయ్య అనే వైసీపీ నేత ఆధ్వర్యంలో కరెంటు తీసేసి జల్ జీవన్ మిషన్ పైలాన్, శిలాఫలకాన్ని జెసిబితో ధ్వంసం చేసి శిధిలాలను ట్రాక్టర్ తో తరలించారని అన్నారు. దీనితో కావలిలో వైసిపి నేతల రౌడీయిజం మరోసారి బయటపడిందన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతోనే ఈ శిలాఫలకం, పైలాన్ ధ్వంసం చేశారన్నారు. మత్స్యకారుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఇలాంటి పనులు చేపడుతున్నారన్నారు.నియోజకవర్గం లో అల్లకల్లోలం సృష్టించడానికి మాజీ ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా అనంతపురం నుంచి మనుషులను తీసుకొని వచ్చి కావలి ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయేలా కరెంటు వైర్ల పై తాళ్లతో కట్టిన రాళ్లు వేస్తున్నారన్నారు. కావలిలో నాకు, తెలుగుదేశం పార్టీకి వస్తున్న విపరీతమైన ఆదరణ ఓర్వలేక దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉన్న గ్రామాల్లో ప్రజల నుండి వ్యతిరేకత వచ్చేలా కుట్రలు పన్నుతూ నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ప్రాంతాల నుంచి మనుషులను తీసుకువచ్చి అనేక ప్రాంతాల్లో కరెంటు తీసేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వైసీపీ నేత జకరయ్య ట్రాక్టర్, జేసిబిలతో పైలాన్ ను కూల్చేశారని, తిరుపతి, రాజు, యానాదయ్య అక్కడే ఉండి ధ్వంసం చేపించారని అన్నారు. టిడిపి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నాలను విస్తృతంగా చేస్తున్నారని మండిపడ్డారు. 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో మేము గెలిచామని, ప్రతాప్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టారని అందుకే కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రతాప్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. దీన్ని మేము తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని అన్నారు. ప్రతాప్ రెడ్డికి నాపై కోపం ఉంటే నీ రౌడీల చేత ఏమైనా చేయించుకో గానీ, ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు. కావలిని కాపు కాస్తున్న నేను ఒంటరిగానే తిరుగుతున్నానని గుర్తు చేశారు. శిలాఫలకాలు ధ్వంసం చేసి, రోడ్లను ధ్వంసం చేసి, ప్రజలను ఇబ్బందులు పెడితే నీకు ఓట్లు వేయరని అన్నారు. కావలి ప్రజల జోలికి వచ్చినా, ప్రభుత్వాస్తులు జోలికి వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కనీసం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పై, ప్రజలపై కనీస గౌరవం లేదని, అందుకే ఆ శిలాఫలాకాన్ని ధ్వంసం చేశారని అన్నారు. నాపై ఎలాంటి ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నా పని తనానినికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు, మత్స్యకార కాపులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా పువ్వాడి జన్మదిన వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఆయన క్యాంపు కార్యాలయం లో ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు కి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి తదుపరి పూల మొక్కను బహూకరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్ , గాడి మహేంద్ర , ఆవుల నారాయణ , ఇండ్ల నరసింహ రావు , షేక్ చాంద్ బాషా , వేముల జయ రాములు పుప్పాల రాంమూర్తి , రవి , బ్రహ్మనాయుడు తదితర ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

# బిఆర్ ఆక్స ఫోర్డ్ స్కూల్ లో ఆకర్షణీయంగా "రక్షా బంధన్" వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్లి లో శనివారం " రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీ కట్టి వారి క్షేమాన్ని కోరగా బాలురు సంతోషంతో తగిన బహుమానాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన

బి.ఆర్ ఆక్స్ ఫోర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. భారతీయ సనాతన ధర్మంలో అన్నలు ఎపుడూ చెల్లెళ్ళకు రక్షణ గా ఉండి వారిని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుతారని తెలిపారు.విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులందరూ అక్కా తమ్ముళ్లుగా, అన్నా చెల్లెళ్లు గా స్నేహభావంతో మరియు సోదర భావం తో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితరు ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్క తమ్ముళ్ల అనుబంధం - రాఖీ పౌర్ణమి



**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్ర లోని ఎల్లారెడ్డిగూడెంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మంచాల కెన్నీ తమ్ముళ్లకు రాఖీ కట్టి ఆశీర్వదించారు నిండు నూరేళ్లు సుఖ,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తోటకూర యాదమ్మ, తోటకూర శివ మంచాల సబిత, మహేశ్వరం భరత్, జీవిత, హిమాన్షు, జెస్సు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్....

## తోబుట్టువుల ప్రేమానురాగాలకు ప్రతీక ఒకరికొకరు అండగా నిలుస్తామని భరోసా...
## తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు...

**నమస్తే హైదరాబాద్ :-** ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి సందర్భంగా నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు పలువురు మహిళా సోదరీమణులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజుకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పేర్కొన్నారు. ఈ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్నాచెల్లెళ్లు, అక్కతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు



సూచకంగ జరుపుకొనే ఈ రాఖీ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా నిర్వహించుకో

వాలని తెలిపారు. రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలలో సహోదరతత్వాన్ని మరింత పెంచుతుందని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగానే ప్రభుత్వ పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వంటి పథకాలను మహిళల పేరు మీదనే అందిస్తున్నట్లు వెల్లడించారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, డైరీ, పౌల్ట్రీ ఫామ్ లు, రైస్, జిన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేసి మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సాహం అందిస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళా సంక్షేమానికి కృషి చేయడమే కాకుకుండా, ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు మరొకసారి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలకు కాంగ్రెస్



ప్రభుత్వం అన్నివేళలా, అన్నివిధాలా అండగా ఉంటుందని. పేర్కొన్నారు. ఈ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలక వీడు మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు మధు నాయక్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదరీ సోదర భావాన్ని ప్రతికగా నిలుస్తుంది అన్నారు ప్రతి ఒక్క విద్యార్థినిలు స్నేహ భావంతో పెరగాలని ఉన్నత చదువులను అభ్యసించాలని అదేవిధంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరినారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మెస్ చార్జీల పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని విద్యార్థినిలు మంచిగా చదివి మంచి స్థాయికి వెళ్లాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుజాత మాలోత్ సందీప్ నాయక్ వెంకటేశ్వర్లు నాయక్ ప్రసాద్ నాయక్ ప్రసాద్ నాయక్ విక్రం నాగరాజు పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## మరో అల్పపీడనం వచ్చేస్తోంది.. ఈ ప్రాంతాల్లో నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు..

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. అంతేకాకుండా.. బంగాళాఖాతంలో మరో నాలుగు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. వీటి ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. వచ్చే మూడు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఉత్తర అంతర కర్ణాటక %-% పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతున్నది.. దక్షిణ కోస్తాంధ్ర ప్రదేశ్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1 .5నుండి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతున్నది. వాయవ్య బంగాళాఖాతం %-% సరిహద్దు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 13 వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశముంది.

వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ఁ% యానాం:-

శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు %-% బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు %-% బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్:-

శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు, మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు %-% బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రాయలసీమ:-

శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.




## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ

**నమస్తే హైదరాబాద్ :** వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని భావిస్తున్నాము. ఎవరినైతే ఈ అవకతవకలకు అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు

ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అనేది ప్రశ్నార్ధకం. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి. అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత నికృష్టమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు, అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షించడం అనేది సమస్య కు పరిష్కార మార్గాన్ని సూచిస్తున్నది. ఆరోపణలు చేస్తున్నవారు వారు అట్టి అవకాశాన్ని వినియోగించుకోకపోవడన్నీ ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణల లోని నిజాయితీని నిరూపించుకున్నట్లయితే బాగుండేదన్నారు. దయచేసి ఇప్పటినుంచైనా ఆ కళాశాలపై అనంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరంగంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు భంగం కలగకుండా ఉండేందుకుగాను వారు ప్రయత్నిస్తారని, ప్రయత్నించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



## పుట్టినరోజును అనాధాశ్రమంలో జరుపుకోవడం అభినందనీయం



### ఎం.ఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం ముకుందాపురం వాస్తవ్యులు చిరందాస్ ఉపేంద్రచారి మంజుల దంపతుల కుమార్తె నిర్మల జన్మ దిన సందర్భంగా శనివారం నాడు ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం అభినందనీయం అని కోదాడ ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్ఎస్ రావులు అన్నారు. వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. నిర్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నర్రా సత్యనారాయణ రెడ్డి,నర్రా ఇంద్ర శేఖర్ రెడ్డి, సరికొండ నాగరాజు, ఉపేందర్, పనస నాగేశ్వరరావు, రవి, లక్ష్మయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి, విజయమ్మ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎర్నేని పరిశీలిన కు స్పందించిన మునిసిపల్ అధికారులు

<u>షిరిడీ సాయి నగర్ కు వరద నీరు రాకుండా తమ్మర వద్ద వాగు నుండి గుర్రపు డెక్క తొలగింపు</u>

<u>ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి</u>



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి సాయి నగర్ వరద ముంపు కు గురికాకుండా మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. తమ్మర వాగు వద్ద గుర్రపు డెక్క ను జేసిబి తో తొలగింపు చర్యలు చేపట్టారు. ఇటీవల కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు షిర్డీ సాయినగర్ కాలనీ కి వచ్చే వాగు లో గుర్రపు డెక్క వుండడం తో వరద ముంపు ఉందని, అదే విధంగా దీని కారణంగా కాలనీ పరి సరాల్లో దుర్గంధం పెరిగిందని అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎర్నేని అధికారుల దృష్టి కి తెచ్చిన సమస్య పై మునిసిపల్ కమిషనర్, అధికారులు స్పందించి శుక్రవారం తమ్మర వాగు వద్ద జేసీబీ తో వరద నివారణ చర్యలు ముమ్మరం చేసారు.

ఈ సందర్భంగా ఎర్నేని మాట్లాడుతూ, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో పట్టణం లో ఏ వార్డు లో సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కాగా ఎర్నేని కృషి పట్ల షిరిడీ సాయి నగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ ఐకానిక్ టవర్ నిర్మాణం.. ఎక్కడో తెలుసా?

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్, గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్ పై గేట్ వే అఫ్ హైదరాబాద్ నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి మరోవైపున భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని.. అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్ కు చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే అఫ్ హైదరాబాద్‌గా డిజైన్ చేయాలని అదేశించారు.

బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని.. గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్ లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచం లోనే ఎత్తయిన టవర్ గా నిర్మించాలని సీఎం సూచించారు. సాధ్యా సాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలనేది అంచనాకు రావాలని సీఎం సూచించారు.

తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణ కు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని చెప్పారు. ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్ధంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వృథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్ లో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించే సదుపాయాలు.. అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్ పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీ సరోవర్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులకు వాటర్ ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.



## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా

**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి: రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌కు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో రాఖీ సంబరాలు ఉత్సాహంగా, హర్షాతిరేకంగా జరిగాయి. ఎమ్మెల్యే స్వయంగా కార్యక్రమానికి హాజరై, సోదరభావానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ, "రాఖీ అనేది కేవలం ఒక దారమే కాదు, అది అన్నాచెల్లెళ్ల బంధానికి, పరస్పర విశ్వాసానికి ప్రతీక. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లకు అండదండలుగా, రక్షకుడిగా ఎల్లప్పుడూ ఉంటాను అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాఖీలు కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ వాతావరణంలో క్యాంప్ కార్యాలయం సందడిగా మారింది.



## సినిమా



# అసలే కష్టాల్లో ఉన్న నితిన్.

టాలీవుడ్ కుర్ర హీరో నితిన్. జయం సినిమాతో హీరోగా పరిచయమైన నితిన్ ఆతర్వాత దిల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. కానీ నితిన్ ఖాతాలో హిట్స్ మాత్రం పడలేదు. అప్పట్లో నితిన్ వరుసగా 13 ఫ్లాప్స్ అందుకున్నాడు. రాజమౌళి దర్శకత్వంలో నితిన్ సై అనే సినిమా చేశాడు. ఈ సినిమా భారీ హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా 13 ఫ్లాప్స్ అందుకున్నాడు. చాలా కాలం తర్వాత ఇష్క్ సినిమాతో హిట్ అందుకున్నాడు. ఇష్క్ తర్వాత, గుండె జారీ గల్లంతయ్యిందే సినిమాతో హిట్స్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. ఆ మధ్య వెంకీ కుడుముల దర్శకత్వంలో భీష్మ సినిమా చేశాడు. ఈ సినిమా హిట్ అయ్యింది.భీష్మ సినిమా హిట్ తర్వాత యధావిధిగా వరుసగా ఫ్లాప్స్ అందుకున్నాడు. రీసెంట్ డేస్ లో నితిన్ సినిమాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. మాచర్ల నియోజకవర్గం, రాబిన్ హుడ్ ఫ్లాప్ అయ్యాయి. రీసెంట్ గా తమ్ముడు సినిమాతో మరో ఫ్లాప్ తన ఖాతాలో వేసుకున్నాడు. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా దారుణంగా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు జబర్దస్త్ వేణు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇప్పుడు మరోసారి తెలంగాణ బ్యాడ్రాప్ లో ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు.ఇదిలా ఉంటే నితిన్ తనకు ఇష్క్ లాంటి హిట్ హిట్ ఇచ్చిన విక్రమ్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. వరుస ఫ్లాప్స్ లో సతమతం అవుతున్న నితిన్ ఇప్పుడు విక్రమ్ కుమార్ తో సినిమా చేసి హిట్ కొట్టాలని చూస్తున్నాడు. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా పూజా హెగ్డే నటిస్తుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. పూజా కూడా చాలా రోజులుగా హిట్స్ లేక సతమతం అవుతుంది. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసినా అవి బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. ఇక ఇప్పుడు నితిన్ తో జోడీ కట్టనుందని అంటున్నారు.మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.




# మీ కళ్ళలో ఈ గుర్తులు కనిపిస్తున్నాయా..? అయితే మీ ఆరోగ్యం డేంజర్‌లో ఉన్నట్లే..

ఈ రోజుల్లో, చెడు ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా అధిక కొలెస్ట్రాల్ వ్యాధి ప్రమాదం చాలా మందిలో పెరుగుతోంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు, కళ్ళపై కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. చాలా రోజులుగా కళ్ళ చుట్టూ వాపు ఉంటే, దానిని విస్మరించవద్దు. ఇది అధిక కొలెస్ట్రాల్ సంకేతం కావచ్చు. వెంటనే వైద్యుడిని సంప్రదించడం.. చికిత్స పొందడం ముఖ్యంకంటి కార్నియా చుట్టూ తెల్లటి లేదా పసుపు రంగు వృత్తం కనిపిస్తే, దానిని విస్మరించవద్దు. వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించండి. కార్నియా, కంటి ముందు భాగంలో ఉండే స్పష్టమైన పొర, చుట్టూ కొవ్వు లేదా కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల ఈ వలయం ఏర్పడుతుంది.

దృష్టి మసకబారడం..

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది కళ్ళ రక్త నాళాలపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కళ్ళు బలహీనపడటం ప్రారంభిస్తాయి. అదే సమయంలో, దృష్టి మసకబారుతుంది. మీకు దృష్టి మసకగా ఉంటే, దానిని అస్సలు విస్మరించవద్దు, వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించండి.పసుపు రంగులో మచ్చలు..

కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నప్పుడు, కనురెప్పలపై లేదా కళ్ళ చుట్టూ పసుపు రంగులో



పెరిగిన మచ్చలు కనిపిస్తాయి.. ఈ మచ్చలు అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతం కావచ్చు. కళ్లు బరువుగా ఉన్నట్లు అనిపించడం.. మొబైల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో పనిచేసిన తర్వాత, కళ్ళు బరువుగా ఉన్నట్లు అనిపిస్తుంది.. కానీ ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే అది అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతం కావచ్చు.

# వ్యాయామం చేసినంత మాత్రానా బరువు తగ్గి సన్నబడరా?



బరువు తగ్గడానికి చాలా మంది వ్యాయామంపై మాత్రమే ఆధారపడతారు, కానీ ఇది అసంపూర్ణమైన చర్య. వ్యాయామం శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది. కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది, కానీ మీరు మీ ఆహారంపై శ్రద్ధ చూపకపోతే, బరువు తగ్గడం కష్టం. వ్యాయామాలపై మాత్రమే ఆధారపడటం వల్ల బరువు తగ్గడంలో పెద్దగా ఫలితం ఉండదని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరాన్ని ఫిట్‌గా, శక్తివంతంగా ఉంచడానికి వ్యాయామం అవసరం, కానీ సరైన ఆహారంతో పాటు లేకపోతే, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా కాలిపోయిన కేలరీలు తిరిగి వస్తాయి. అందువల్ల బరువు తగ్గడానికి, వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం కూడా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో వ్యాయామంతో మాత్రమే బరువు ఎందుకు తగ్గదని మాకు తెలియజేయండి.బరువు తగ్గడం గురించి మాట్లాడేటప్పుడు, మనకు ముందుగా గుర్తుకు వచ్చేది వ్యాయామం. కానీ వాస్తవం ఏమిటంటే కేవలం వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గదు. దీని వెనుక ఉన్న కారణం ఏమిటంటే, శరీరంలో బరువు పెరగడానికి అతిపెద్ద కారణం ఎక్కువ కేలరీలు తీసుకోవడం, తక్కువ ఖర్చు చేయడం. వ్యాయామం చేయడం ద్వారా, మనం కొంతవరకు కేలరీలను బర్న్ చేస్తా?ం, కానీ మనం ఆహారం ద్వారా అదే లేదా అంతకంటే ఎక్కువ కేలరీలు తీసుకుంటూ ఉంటే, బరువు తగ్గడానికి బదులుగా, బరువు పెరగవచ్చు. ఉదాహరణకు ఒక గంట జాగింగ్‌లో దాదాపు 400500 కేలరీలు బర్న్ అవుతాయి, కానీ మీరు తర్వాత అధిక కేలరీల చిరుతిండి లేదా ఫాస్ట్ ఫుడ్ తింటే చేసిన కష్టమంతా వృథా. అందువల్ల, బరువు తగ్గడానికి, వ్యాయామం మాత్రమే కాదు, జీవనశైలిలో సమతుల్యత కూడా ముఖ్యం.

బరువు తగ్గడానికి ఆహారం, వ్యాయామం రెండింటి సమతుల్యత అవసరమని ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ జాన్ వివరిస్తున్నారు. వ్యాయామం కండరాలను టోన్ చేస్తుంది, జీవక్రియను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది. కానీ ఆహారం శరీరంలో కేలరీల తీసుకోవడం నియంత్రించే ప్రధాన అంశం. మీరు తక్కువ కొవ్వు, తక్కువ చక్కెర, అధిక ఫైబర్, పుష్కలంగా ప్రోటీన్, హైడ్రేషన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరిస్తే, శరీరానికి అవసరమైన పోషకాహారం లభిస్తుంది, కొవ్వు నిల్వను నివారించవచ్చు.

బరువు తగ్గడానికి రోజువారీ కేలరీల లోటు అంటే రోజువారీ కేలరీల తీసుకోవడం ఖర్చు చేసే కేలరీల కంటే తక్కువగా ఉండాలి. దీని కోసం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమయానికి తినడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం, సమతుల్య ఆహారం చాలా ముఖ్యమైనవి. బరువు తగ్గడంలో 70 శాతం ఆహారం నుండి, 30 శాతం వ్యాయామం నుండి సాధ్యం అవుతుది.

ఈ విషయాలను గుర్తుంచుకోండి

ప్రతిరోజూ ఒక నిర్ణీత సమయంలో భోజనం చేయండి.

ప్రాసెస్ చేసిన, జంక్ ఫుడ్స్ మానుకోండి.

మీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోండి.

చక్కెర, నూనె పదార్థాలను పరిమిత పరిమాణంలో తీసుకోండి.

వ్యాయామం తర్వాత ప్రోటీన్ అధికంగా ఉండే స్నాక్స్ తినండి.

తగినంత నిద్ర పొందండి, ఒత్తిడికి దూరంగా ఉండండి.

పుష్కలంగా నీరు త్రాగండి, నిర్జలీకరణాన్ని నివారించండి.

# మీరూ మలబద్దకంతో ఇబ్బంది పడుతున్నారా? ఇలా చేస్తే చిటికెలో తేడా గమనిస్తారు..

నేటి జీవన శైలి కారణంగా అనేక మంది లైఫ్‌స్టైల్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీటిల్లో మలబద్ధకం ముఖ్యమైనది. ఇది ఎక్కువగా పర్యావరణం, ఆహారం వల్ల వస్తుంది. ఒత్తిడితో కూడిన జీవితం, జంక్ ఫుడ్ అలవాట్ల కారణంగా కడుపు సంబంధిత సమస్యలు వస్తుంటాయి. దీని నుంచి బయట పడటానికి అధిక మంది వైద్యులను సంప్రదిస్తుంటారు. అయితే కొంతమంది దీని గురించి ఎక్కువగా ఆందోళన చెందుతుంటారు. కానీ ఈ సమస్యకు పరిష్కారం ఇంట్లోనే నిమిషంలో దొరుకుతుందనే సంగతి మీకు తెలుసా. ఈ కింది రెండు చిట్కాలతో ఈ సమస్యను సులువుగా పరిష్కరించవచ్చు. వంటగదిలో దొరికే రెండు పదార్థాలు మలబద్ధకం సమస్యను చిటికెలో నివారిస్తుంది. అదే జీలకర్ర నీరు, సోంపు నీరు. ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం..జీలకర్ర నీరు

జీలకర్ర కడుపు ఆరోగ్యానికి ఓ వరం. దాని నీరు తాగడం వల్ల కడుపులో గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఉబ్బరం, అపానవాయువు నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. జీలకర్ర కడుపులోని వాయువును బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. ఆమ్లత్వాన్ని కూడా తగ్గిస్తుంది. జీలకర్ర సహజ యాంటాసిడ్‌గా పనిచేస్తుంది. ఇది కడుపు చికాకును తగ్గిస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచుతుంది. జీవక్రియను కూడా పెంచుతుంది. జీలకర్ర నీరు జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.

జీలకర్ర నీటిని ఎలా తయారు చేయాలంటే..ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ జీలకర్ర వేసి మరిగించాలి. సగం నీరు మిగిలిపోయాక, దానిని వడకట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. వీలైతే జీలకర్రను రాత్రంతా నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది.సోంపు నీరుమౌత్ ఫ్రెషనర్‌గా తినే సోంపు గింజలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వీటి ప్రభావం వల్ల కడుపు చల్లబరుస్తుంది. అందువల్ల కడుపు చికాకుకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఆమ్లత్వం,



గుండెల్లో మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సోంపు నీరు కడుపు వేడి, గుండెల్లో మంటను తగ్గిస్తుంది. సోంపు నీరు అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇందులో జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేసే పదార్థాలు జీర్ణ సమస్యలను నివారిస్తుంది. కడుపు నొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఫైబర్ కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.దీన్ని ఎలా తయారు చేయాలంటే..

ఒక టీస్పూన్ సోంపు గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి 5-10 నిమిషాలు మరిగించి, వడకట్టి, గోరువెచ్చగా తాగాలి. లేదా సోంపు గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది.జీలకర్ర నీరు %ఎం% సోంపు నీరు.. ఏది ఎక్కువ ప్రయోజనకరంగ్యాస్, ఉబ్బరం, బరువుగా అనిపించడం వంటి సమస్యలు ఉంటే జీలకర్ర నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే అసిడిటీ, గుండెల్లో మంట, కడుపులో వేడి ఉంటే సోంపు నీరు తాగడం మంచిది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఈ మూడు సమస్యలు ఉంటే ప్రతి ఉదయం లేదా సాయంత్రం రాత్రి భోజనం తర్వాత గోరువెచ్చడి తాగాలి. ఇది అన్ని కడుపు సమస్యలకు చాలా ప్రభావవంతంగా ఉంటుంది.

# ఎవడ్రా నువ్వు.. తొలి మ్యాచ్ ఆడుతూ చరిత్ర సృష్టించావ్..!

బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఆతిథ్య జింబాబ్వే, న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లోని చివరి మ్యాచ్‌ను కివీస్ కేవలం మూడు రోజుల్లోనే గెలుచుకుంది. దీనితో సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ తరపున టెస్ట్ అరంగేట్రం చేసిన యువ పేసర్ జాకరీ ఫౌక్స్, జింబాబ్వేను రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 117 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీనితో కివీస్ రెండో టెస్ట్ మ్యాచ్‌ను ఇన్నింగ్స్, 359 పరుగుల భారీ తేడాతో గెలుచుకుంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇన్నింగ్స్, పరుగుల తేడా పరంగా ఇది మూడవ అతిపెద్ద విజయం.ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ బ్యాట్స్‌మెన్ వైఫల్యం కారణంగా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 125 పరుగులకే ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 601 పరుగులకు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. కివీస్ తరపున డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, రచిన్ రవీంద్ర సెంచరీలు సాధించారు. ఈ ముగ్గురు వరుసగా 153, 150, 165 పరుగులు చేయడంతో న్యూజిలాండ్ భారీ స్కోర్ చేసింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే కేవలం 117 పరుగులకే ఆలౌట్ అయింది. నిక్ వెల్చ్ జట్టు తరఫున 47 పరుగులతో టాప్ స్కోరర్ ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ 17 పరుగులతో రాణించాడు. మిగతా ఆటగాళ్లందరూ సింగిల్ డిజిట్స్‌కే పెవిలియన్ చేరారు. మరోవైపు కివీస్ ఘోరమైన దాడికి నాయకత్వం వహించిన జాకరీ ఫౌక్స్ రెండో ఇన్నింగ్స్ లో 5 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ లో అతను కేవలం 75 పరుగులకు మొత్తం 9 వికెట్లు పడగొట్టి, న్యూజిలాండ్ తరఫున అత్యుత్తమ అరంగేట్ర బౌలర్ గా నిలిచాడు. దీనికి ముందు విల్ ఓ'రూర్కే తన తొలి టెస్ట్ మ్యాచ్ లో 9 వికెట్లు పడగొట్టాడు, కానీ అతను 93 పరుగులు ఇచ్చాడు. వీరితో పాటు మాట్ హెన్రీ, జాకబ్ డఫీ కూడా చెరో 2 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో కివీస్ కు ఇది అతిపెద్ద విజయం కాగా, జింబాబ్వేకు ఇది అతిపెద్ద ఓటమి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..